కొత్తవలసలో ఉపాధి హామీ పథకంపై అవగాహన

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని కొత్తవలస గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంపై శ్రామికులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్‌ల సూచనలు మేరకు సామాజికతనికి డైరెక్టర్ జి శ్రీకాంత్ పర్యవేక్షణలో సామాజిక తనిఖీ బృందం అవగాహన కార్యక్రమంను బుధవారం నాడునిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రెడ్డి.అనిత అప్పలనాయుడు, గ్రామ పెద్దలు యాద్రాపు వాసుదేవరావు. రెడ్డి దాలినాయుడులు పంచాయతీ కార్యదర్శి బలగ ఉదయలు మాట్లాడుతూ పథకాన్ని అందరూ ఉపయోగించుకొని జీవనోపాధిని మెరుగు పరుచు కావాలని తెలిపారు. ఈపథకంలో చేసేపనులు గ్రామానికి ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. స్టేట్ రిసోర్స్‌పర్సన్ దాసు, గోవిందరావులు మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ మరియు కమ్యూనికేషన్ (ఐఇసి) టీం ద్వారా గ్రామంలో ఉండే ఉపాధి శ్రామికులకు ఉపాధి హామీ పథకంలోని హక్కులు, సౌకర్యాలు, రాజీలేని అంశాలుపై పూర్తి అవగాహన కల్పించారు. వేతన రేటు 307 రూపాయల గూర్చి,ఉపాధిలో కల్పిస్తున్న 94 రకాల పనుల గురించి వివరించారు. పథకంలోని పనులను చాటి చెప్పేందుకు గ్రామమంతా ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఇప్పటివరకు చేసిన పనులు ఇంకా భవిష్యత్‌లో చేయవలసిన పనులు వివరాలను గ్రామ పటం వేసి పి ఆర్ ఏ మ్యాప్ ద్వారా ప్రజలకు వివరాలను వెల్లడించారు అనంతరము గ్రామసభ పెట్టి గ్రామసభలో ప్రజలతో ప్రత్యక్ష సంబాషణ జరిపి సందేహాలను నివృత్తి చేశారు. ఏపీవో బాలకృష్ణ, ఇంజనీరింగ్ అధికారి సోమేశ్వరరావు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధ హామీ పథకం సిబ్బంది, సోషల్ ఆడిట్ సిబ్బంది, వేతన దారులు పాల్గొన్నారు.

సీపీఐ పార్టీలోనే కొనసాగుతున్నాను

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండంగి నీలమ్మ

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నేటికీ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతున్నాను తప్ప నేను సిపిఎం (ఎంఎల్) రెడ్ స్టార్ పార్టీలో చేరినట్లు కొన్ని వాట్సప్ గ్రూపుల్లో వచ్చిన మాట అవస్థమని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను. సిపిఐ పార్టీ సిద్ధాంతాలతో నిరంతరము పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలందరిలో మామేకమై పనిచేస్తున్నాను తప్ప పార్టీ విధానాలకు వ్యతిరేకం కాదని ఆమె అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలంలో నిరుపేదలకు ఇళ్ల పట్టాల మంజూరు కోసం ఏ స్వార్థం లేకుండా పనిచేస్తున్నాను. ఇదివరలో నాతోపాటుగా జీవన్నా, సూరయ్యలు పనిచేస్తున్న వారు వేరే పార్టీ సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో నాకు విషయము తెలుపకుండా వేరే పార్టీ గుర్తు కండువా వేయడం జరిపారు. నాకు చదువు పరిజ్ఞానం లేకపోవడం వలన వారు చెప్పిన విధంగా కండవ వేయడం జరిగింది. అయితే పార్టీ నుండి వారు బయటకు వెళ్లడం జరిగిందన్నారు. గతంలో ఇళ్ల పట్టాల మంజూరు కోసం లబ్ధిదారుల నుండి కొంతమేరకు డబ్బు వసూలు చేశారు అని పార్టీ హై కమాండ్‌కు ఫిర్యాదులు వెళ్లాయి. ఈ విషయం అంతా నాకు తెలియదు సంబంధం లేదు, ఈరోజు పత్రిక ముఖముగా తెలియజేస్తున్నాను. సిపిఐ పార్టీతోనే ముందుకు సాగుతానని తెలియజేస్తున్నాను.

ఐటిఐలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం : ప్రిన్సిపాల్

విశాలాంధ్ర-సాలూరు : పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలలో మిగులు సీట్ల భర్తీకి మూడవ విడత ప్రవేశం కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సాలూరు ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ పిన్సిపాల్ డి.శ్రీనివాసాచారి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తును ఆన్లైన్‌లో iti.ap.gov.in అను వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఆగస్టు 20వ తేదీ నుండి 26వ తేదీలోపు దరఖాస్తును పైన తెలిపిన వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ లేదా ప్రైవేటు ఐటిఐ కళాశాలలో ధృవపత్రాలను ధృవీకరణను ఆగస్టు 27వ తేదీన చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ఐటిఐలకు 29వ తేదీన, 30వ తేదీన ప్రైవేటు కళాశాలలకు కౌన్సిలింగ్ నిర్వహించబడు తుందన్నారు. అభ్యర్థులు ఏ ఐటిఐ కళాశాలలో చేరాలనుకుంటే ఆ ఐటిఐ కళాశాలకు కౌన్సిలింగ్ రోజున హాజరుకావాలన్నారు. అభ్యర్థులు మొబైల్ నంబరు మరియు ఈమెయిల్ ఐడీ ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చకూడదన్నారు. అభ్యర్థులు పదవతరగతి ధృవపత్రాలు, ఆధారు కార్డులోని వివరాలు ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఇతర వివరాల కొరకు 9052508903, 8886789002 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పట్టణంలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణంలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. బైపాస్ రోడ్ లో సాయిబాబా గుడి వద్ద సి సి కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డులలోను మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పురపాలక సంఘంలో అన్ని వార్డుల్లోనూ మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని అన్నారు. ప్రజల విన్నవిస్తున్న సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధికి బాటలు వేస్తూ, సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. షిరిడి సాయిబాబా మందిరంలోకి ఇటీవల వర్షం నీరు చేరిందని, ఈవిషయాన్ని తనకు తెలియడంతో వెంటనే ఈ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. వర్షపు నీరు వరహాల గడ్డలోకి వెళ్లే విధంగా కాలువ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్న వర్షపు నీరు బయటకు పోయేందుకు తగు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సాయిబాబా ఆలయాన్ని సందర్శించి సాయిబాబాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె శ్రీనివాసరాజు, అసిస్టెంట్ ఇంజనీర్లు సన్యాసిరావు అప్పారావు అధికారులు, కౌన్సిలర్స్,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాటు కోళ్ల పెంపకాన్ని డీఆర్డిఏ పీడీ పరిశీలన

విశాలాంధ్ర-పాచిపెంట : పార్వతీపురం మన్యం జిల్లా డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణి పాచిపెంట మండలం కర్రివలస పంచాయతీ చాపరాయివలస గిరిజన గ్రామంలో మహిళా సంఘం సభ్యురాలు కూనేటి లక్ష్మీకు పిఎంఈజిపి పథకం ద్వారా రూ.10లక్షలు రుణం మంజూరుతో నాటుకోళ్ళ పెంపకం కేంద్రాన్ని ఆమె బుధవారం పరిశీలించారు. నెలకు ఎంత ఆదాయం వస్తుందని వివరాలు అడిగి తెలుసు కున్నారు. అలాగే అక్కడే ఉన్నా డైరీ ఫామ్ యూనిట్, బాతులు పెంపకం యూనిట్ ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సభ్యురాలు ఉదయ్ ఆక్వా ప్రాజెక్ట్ ప్రొపోజల్స్ పెట్టాలని వెలుగు ఏపిఎం శ్రీరాములకు సూచించారు. అనంతరం అమ్మవలస గ్రామం మేఘా గోకులం ఆవులు పెంపకం యూనిట్ పరిశీలించారు.అనంతరం పాచిపెంట వెలుగు కార్యాలయాన్ని సందర్శించి రైతు ఉత్పత్తిదారులు సమక్యను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం.రాజ్యలక్ష్మి, ఏపీఎం శ్రీరాములు, సత్యం నారాయణ. సీసీలు పాల్గొన్నారు.

నోటీసు అందుకున్న పింఛనుదారులు ధ్రువపత్రాలను సమర్పించాలి

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరాజు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: అనర్హుల నోటీసు అందుకున్న దివ్యాంగుల పింఛనుదారులు ధ్రువపత్రాలు సమర్పించాలని మున్సిపల్ కమిషనర్(ఇంచార్జ్) శ్రీనివాసరాజు తెలిపారు. పింఛనుదారులు తమ అర్జీతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పెన్షన్ రద్దు/పెన్షన్ మార్పు నోటీసు, సదరం సర్టిఫికేటు (పాతది), సదరం సర్టిఫికేట్ (కొత్తది),పింఛనుదారుకు సంబంధించిన ఏవైనా హాస్పిటల్‌లో చికిత్స పొందిన/పొందుతున్న డాక్యుమెంట్స్ ఉంటే వాటిని సమర్పించాలని ఆయన చెప్పారు. అర్జీని పెన్షన్ పోర్టల్లో అప్లోడ్ చేసి, తదుపరి కార్యాచరణ చర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు. అప్పీల్ చేసుకున్న వారికి మునిసిపల్ కమిషనర్ వారి లాగిన్ నుండి మరల రీ అసెస్మెంట్ కు నోటీసును జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం, ఆసుపత్రికి హాజరు కావలసి ఉంటుందని, ఎక్కడ, ఎప్పుడు అనే వివరాలను నోటీసు ద్వారా తెలియజేస్తారని పేర్కొన్నారు. వివరాలకు వార్డ్ సచివాలయ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో రహదారి నిర్మాణం పూర్తి చేయాలి

పంచాయతీ రాజ్ ఈఈ జి.రవి

విశాలాంధ్ర-సీతానగరం : నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ బి.టి రహదారి నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇన్చార్జి ఎస్ఈ జి.రవి ఆదేశించారు. బుధవారం మండలంలో నాబార్డ్ నిధులు 130లక్షల రూపాయలతో పునర్నిర్మాణం జరుగుతున్న కురుపాంలోని టి.జి రోడ్డు-ఉదయపరం వయా కలిగొట్టు రహదారి, పిఎం జన్మాన్ పథకం నిధులతో నిర్మాణం జరుగుతున్న గుజ్జువాయి-డేరింగ్ పాడు బి.టి రహదారి నిర్మాణం పనులు ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా నిర్మణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అలాగే నూతనంగా మంజూరైన ఆవిరి ఆర్&బి రోడ్డు-మర్రిపాడు (4.68కోట్ల), ఆవిరి-దిమిటి జోల (4.46కోట్లు) రహదారులను పరిశీలించారు. ఈ సందర్శనలో డిఈఈ లోకనాథం, ఎఈఈ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన : డిఎంహెచ్ఓ డా. భాస్కరరావు

విశాలాంధ్ర-బెలగాం : దోమల వ్యాప్తి నియంత్రణపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్ లో బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. డిఎంహెచ్ఓ, వైద్య అధికారులు ముందుగా సర్ రోనాల్డ్‌రాస్‌కి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సదస్సులో పాల్గొని పలు సూచనలు చేశారు. మలేరియా అనేది దోమ ద్వారా ఒకరి నుండి ఇంకొకరికి సోకుతుందన్న విషయాన్ని తొలిసారిగా 1897 లో సర్ రోనాల్డ్ రాస్ అనే మిలటరీ అధికారి కనుగొనడంతో ఆయన గుర్తింపుగా ప్రపంచ దోమల దినోత్సవాన్ని జరుపుతున్నామని పేర్కొన్నారు. మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వంటి ప్రాణాంతక వ్యాధులు దోమల ద్వారా ప్రభలుతాయని, పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా దోమల లార్వా వృద్ధి చెందకుండా చేయొచ్చు అన్నారు. జ్వర లక్షణాలపై అవగాహన కల్పించారు. నిల్వ ఉన్న నీటిలో దోమ లార్వా వృద్ధి చెందడాన్ని ట్రే లో విద్యార్థులకు చూపించి వివరించారు. విద్యార్థి దశ నుండే అవగాహన కలిసి ఉండాలని,ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర చాలా కీలకమని ఉద్బోధించారు. అనంతరం అందరిచే దోమల నియంత్ర చర్యలను తెలిపే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు, ఎపిడిమియాలజిస్ట్ డా. కౌశిక్, ఏఎంఓ సూర్యనారాయణ, ప్రిన్సిపాల్ గిరి ప్రసాద్, కన్సల్టెంట్ రామచంద్ర, సూపర్వైజర్ పుష్ప, మలేరియా సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లబ్బూరు ఏకలవ్య పాఠశాల యజమాన్యం, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ

విశాలాంధ్ర-పాడేరు : ముంచంగిపుట్టు మండలం లబ్బూరు ఏకలవ్య పాఠశాల కనీస సౌకర్యాలు, భవనాలు పూర్తి కాకుండా విద్యార్థులను ఆ పాఠశాలలో తరలించి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న పాఠశాల యాజమాన్యం, ఆ సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు అనేకమార్లు అధికారులకు ప్రాధేయపడి అసంపూర్తి భవనాలకు విద్యార్థులను తరలించవద్దని చెప్పిన వినకుండా విద్యార్థులను లబ్బురు పాఠశాలకు తరలించడంతో అసంపూర్తి భవనాలు, వర్షాలు పడుతుండడంతో రూముల్లో నీరు కారిపోయి, నీరు లేక సకాలంలో భోజనాలు పెట్టక, వర్షపు నీరు సేకరించి వంటలు వండాలని, పాఠశాల యాజమాన్యం చెప్పినట్టు అర్థాకలతో విద్యార్థులకు ఇబ్బంది పెడుతున్నారని తల్లితండ్రులు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య సంఘానికి ఫిర్యాదు చేశారన్నారు. అసంపూర్తి భవనాలకు విద్యార్థులను తరలించి విద్యార్థులకు ఇబ్బందులు గురిచేస్తున్న, పాఠశాల యాజమాన్యం సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఏకలవ్య పాఠశాల విషయాలు బయట చెప్పితే బాగుండదని విద్యార్థులకు భయభ్రాంతుల గురిచేస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

సిపిఐ మండల కార్యదర్శి కె.సింహాచలం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ఈనెల 23 నుండి 25 వరకు ఒంగోలులో జరగనున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కె. సింహాచలం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ దేశంలోనూ, రాష్ట్రంలోనూ డబుల్‌ఇంజన్ సర్కార్ అంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలు లోభాగంగా పేదలకు రెండు సెంట్లు స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర మహాసభలను సిపిఐ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : రాష్ట్ర రాజధాని విజయవాడలో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రజలు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను ప్రజలు ఇచిన వినతులను మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్వీకరించారు ఈ సందర్భంగా రాష్ట్ర జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కష్టాలు కోరికలు నెరవేర్చడం టిడిపి ప్రభుత్వం భాధ్యత అని ప్రజలు వివిధ సమస్యలపై వినతులు చేసి ఉన్నారానీ సంభందిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతుంది అని దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలోనే గ్రీవెన్స్ ఏర్పాటుచేసి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సమస్య పరిష్కారానికి ఆయా శాఖల దృష్టికి ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను పంపిస్తున్నామని ఎప్పుడు ప్రజా సమస్యలపైనే తెలుగుదేశం పార్టీ దృష్టి పెడుతుందని అది ఒక్క విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుకే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కారానికి వేదికగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఉంటుందని ఏ సమస్య ఉన్న నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తో కలిసే అవకాశం ఉంటుందని టిడిపి అనేది ప్రజల పార్టీ అని రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు మాజీ మంత్రివర్యులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు దువ్వరపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

వరద చుట్టేసిన గ్రామాల్లో ఉచిత బియ్యం పంపిణీ

విశాలాంధ్ర-వి. ఆర్. పురం : మండలంలో బారీ వర్షాలు కారణంగా వాగులు పొంగి ప్రవహిస్తుండటంతో. వ్యవసాయ పనులు లేక వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయనీ వరద చుట్టేసిన గ్రామాల్లోని చిన్నమాటపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ పిట్టా రామారావు, జి సి.సి, ఆధ్వర్యంలో బుధవారం గుండుగూడెం, చింత రేవుపల్లి, ప్రతిపాక, తుష్టివారిగూడెం ఉచిత బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసా ఉపాధ్యక్షుడు కోటం జయరాజు, ఉయిక రవి, బాలరాజు, కోట్ల సత్యనారాయణ, వి.ఆర్.వో వినోద్, వి.ఆర్.ఏ, ప్రసాద్ విద్య కమిటీ చైర్మన్ కోట్ల. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ 81వ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చింతూరు:దిగవంగత ప్రధానమంత్రి 81 జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువరానివని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎస్.కె.అహ్మద్‌అలీ పేర్కొన్నారు. బుధవారం చింతూరులోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేశారు. ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అహ్మద్ అలీ ప్రసంగిస్తూ పేదల అభ్యున్నతికి రాజీవ్ గాంధీ వలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టినారన్నారు. సాంకేతిక రంగంలో కూడా మన దేశం అభివృద్ధి రాజీవ్ గాంధీ హయాంలోనే చెందడం ప్రారంభం అయిందని అన్నారు. దళిత గిరిజన సంక్షేమానికి పెద్దపేట వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ యన్ టీ యూ సి మండల అధ్యక్షులు ఎస్.కె అక్బర్, నరేష్,బొక్కిలి ప్రసాదు. సోయం కన్నారావు, రవ్వ ప్రసాద్, ఎండి జవహర్, రవి, మాజీ ఎంపీటీసీ కృష్ణమూర్తి, మహిళా నాయకులు జానకి,లక్ష్మీ, ఐశ్వర్య, అంజలి తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన ఇళ్లు

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయతీకి కొండకించంగి గ్రామంలో వర్షాలకు మూడు ఇల్లు కూలిపోవడం జరిగిందని జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి అన్నారు. ఆయన మాట్లాడుతూ కురుస్తున్న భారీ వర్షాలకు సోమవారం రాత్రి రెండు ఇల్లు కూలిపోవడం, మంగళవారం ఉదయం ఒక ఇల్లు కూలిపోవడం జరిగిందాని ఆయన అన్నారు. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు విషయం తెలుసుకుని పంచాయతీ అధికారి వీఆర్వో అగ్రామానికి సందర్శించడం జరిగిందన్నారు. పుజారి భీమన్న, జల్లి రాంప్రసాద్, కొర్ర నాగేశ్వరావు ఇల్లులను వర్షం కారణంగా కూలిపోవడంతో ఇండ్లను ఆయన పరిశీలించారు. జరిగిన సంఘటన పై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళటం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విరోజి నాగరాజు పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు సిహెచ్ అశోక్ భగవాన్ టిడిపి నాయకులు రాజుబాబు బాబురావు విఆర్వో వెంకటేశ్వర్లు, అప్పారావు పాల్గొన్నారు.

ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురండి

డిసిహెచ్ఎస్ నీలవేణి

విశాలాంధ్ర-చింతపల్లి : నూతనంగా నిర్మిస్తున్న చింతపల్లి ఏరియా ఆసుపత్రి పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక డిసిహెచ్ఎస్ డాక్టర్ నేలవేణి అన్నారు. బుధవారం ఆ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ ఆస్పత్రి అందుబాటులో వస్తే రెండు మండలాల (చింతపల్లి, జీక వీధి) ప్రజల ఆరోగ్య సమస్యలు మెరుగవుతాయని, నిపుణులైన వైద్యులు వైద్యులు అందుబాటులో ఉంటారని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆసుపత్రిని డిసిహెచ్ఎస్ డాక్టర్ నేలవేణి సందర్శించిన సమయంలో ఆమె వెంట స్థానిక వైద్యాధికారిని డాక్టర్ రుక్మిణి, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, ఆసుపత్రి నిర్మాణ పనుల గుత్తేదారుడు బాలు తదితరులు పాల్గొన్నారు.

'మీకోసం'లో ఫిర్యాదు చేసినా న్యాయం చేయరా!

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : తీసుకున్న బ్యాంకు రుణానికి అప్పు తీర్చిన అప్పు ఉన్నట్లు బ్యాంకు సిబ్బంది నిర్ధారించడంపై న్యాయం చేయాలని కోరుతూ మీ కోసం కార్యక్రమంలో కలెక్టర్ ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని కించుమండ గ్రామానికి చెందిన దుర్గమ్మ డ్వాక్రా సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంఘం అధ్యక్షురాలు, కార్యదర్శి అమ్మి, సీతమ్మతోపాటు సభ్యులు వ్యక్తిగత ఖాతా పుస్తకాలతో ఆవేదన వ్యక్తం చేశారు. కించుమండ ఎస్బీఐ బ్యాంకులో అప్పు తీసుకోవడం జరిగిందని, దశలవారీగా అప్పుతోపాటు పొదుపు చేసుకోవడం జరిగిందన్నారు. ఆసరా నగదు సంఘంలో పొదుపు కావడంతో రుణం తీరిపోయిందని బ్యాంకు సిబ్బంది, వెలుగు సిబ్బంది తెలిపారన్నారు. మరో ధపాగా మిగిలిన నగదును తీసుకోవడానికి తీర్మాణం చేసుకుని బ్యాంకుకు వెలితే సంఘంలో అప్పు ఉందని బ్యాంకు అధికారులు తెలిపారన్నారు. అప్పు తీసుకున్న ఖాతాతోపాటు, పొదుపు ఖాతాకు కాకుండా వేరే ఖాతాను చూపించి రుణం ఉన్నట్లు బ్యాంకు సిబ్బంది తెలపడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత ఖాతాలను స్తంభించడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. న్యాయం చేయాలని గత నెల 18న జిల్లా కేంద్రం పాడేరులో జరిగిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని, నెల రోజులు పూర్తవుతున్న న్యాయం జరగక ఆందోళన గురవుతున్నామని వారు పేర్కొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన జిల్లా విద్యార్థులు

విశాలాంధ్ర-పాడేరు : సెప్టెంబర్ 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు పాండిచేరిలో జరుగనున్న జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన పాడేరు జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు వంతలి సింహాచలం, పాతుకోట రాజశేఖర్, తలారిసింగి సిఎహెచ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు గల్లెల రామ్‌చరణ్, బుల్లేరి చంద్రశేఖర్ క్రీడాకారులను జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లాకి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు.

నిర్దేశిత వేతనాలు అందజేయాలి

జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ

విశాలాంధ్ర-పాడేరు : 2024-2025 ఎస్.యమ్.ఆర్ వేతనాల స్థిరీకరణలో నిర్దేశిత వేతనాలు అందజేయాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ అన్నారు. బుధవారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడిఎ) సమావేశ మందిరంలో 2024-2025 సంవత్సరానికి సంబంధించి దినసరి వేతనాల స్థిరీకరణ జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఎస్.ఎమ్.ఆర్ టెక్నికల్/ నాన్ టెక్నికల్ వేతనాలు స్థిరీకరించారు. నాన్ టెక్నికల్ స్కిల్డ్ రూ 629/- సెమీస్కిల్డ్ రూ. 524/-, అన్ స్కిల్డ్ రూ. 472/-గా స్థిరీకరణ చేయగా, టెక్నికల్ ఐటిఐ క్వాలిఫికేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ కు రూ 739/-, ఎల్సిఈ / ఎల్ఎమ్ఈ / ఎల్ఈఈ వర్క్ ఇన్స్పెక్టర్కు రూ. 1022/- బిఈ (సివిల్, మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్)కు రూ. 1315/-లుగా స్థిరీకరణ చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ స్థిరీకరణ జూలై 1, 2024 నుండి జూన్ 30, 2025 వరకు అల్లూరి సీతారామరాజు జిల్లా మొత్తం వర్తిస్తుందన్నారు.

నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎస్ మాధవ్ పాడేరు రాక

విశాలాంధ్ర-పాడేరు : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎస్ మాధవ్ నేడు అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కేంద్రంలో పర్యటనకు వస్తున్నట్లు జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి విలేఖర్లకు తెలిపారు. ఆమె బుధవారం సాయంత్రం విలేఖర్లతో మాట్లాడుతూ... గురువారం ఉదయం 7:30 గంటలకు సాయి లాడ్జి లో టీ తాగుతూ ముచ్చట్లు, 10 గంటలకు అల్లూరి సీతారామరాజు, గం మల్లు దొర విగ్రహాలకు మూలమలవేసి నివలర్పిస్తారు,10: 30 గంటలకు మొదకొండమ్మా అమ్మ వారిని దర్శించుకొంటారని, 11గంటలకు అక్కడ నుంచి వి ఆర్ పంక్షన్ హాల్ వరకు ర్యాలీ ఉంటుందని, అనంతరం పార్టీ కేడర్, నాయకులు కార్యకర్తలతో సమావేశం ఉంటుందని,3: 30 గంటలకు మీడియా సమావేశం ఏర్పాటు ఉంటుందని,4: 30 గంటలకు మేధావులతో చర్చ ఉంటుందని అన్నారు. కావున రాష్ట్ర అధ్యక్షులు వారి పర్యటన విజయవంతం చేయాలనీ ఆమె పార్టీ కేడర్, నాయకులు కార్యకర్తలను కోరారు.

బాబురావును జనసేన నేత మధు కుమార్ పరామర్శ

విశాలాంధ్ర-జీకే వీధి : వంచల పంచాయతీ జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షులు కూడా మధు కుమార్ పాడేరు జిల్లా ఆసుపత్రి సందర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ పాడేరు జిల్లా ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్న వర్ధన పల్లి స్థానిక సువార్తికుడు బాబురావును ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని మనోధైర్యం కల్పించి ఆయనని పరామర్శించారు. అనంతరం ఆయనని పండ్లు,రొట్టెలు అందజేశారు. సువర్తకుడు బాబురావు ఆరోగ్యవంతునిగా త్వరగా కోలుకోవాలని ఆయన మనో ధైర్యాన్నిచ్చారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పేద కూలీలపై మానవతా దృక్పథంతో ఆలోచన చేస్తే బాగుంటుందేమో...

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం : నేటికాలంలో నూటికి 90 శాతంమంది మద్యం వ్యసనానికి అలవాటు పడిన వారని అందరికీ తెలిసినదే. అందుకే మద్యం అమ్మకాలు కూడా రోజురోజుకు ఎడతెరిపి లేకుండా పెరుగుతూ ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇటీవల కాలంలో మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడిపితే ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం పోలీసులు మెజిస్ట్రేట్ ముందు హాజరపరుస్తుండగా వెంటనే పదివేల రూపాయలు అపరాధ రుసుమును విధిస్తున్న సంగతి కూడా తెలిసినదే. మద్యం తాగి వాహనాలు నడపడం తప్పే కానీ మద్యంతాగి వాహనాలు నడిపిన వారిపై కేసుల నమోదు చేసే సమయంలో పోలీస్ శాఖ వారు నిరుపేద కూలీలకు వ్యవసాయ కూలీలకు రైతాంగానికి కొంతవరకు మినహాయింపు ఇస్తే బాగుంటుందని నేటి కాలంలో గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. రోజంతా వారు కష్టపడి పనిచేస్తూ, సాయంత్రం చీకటి పడిన తర్వాత వారికి సంబంధించిన బంధువులు, స్నేహితులు, లేదంటే ఇంకొకరిని తోడు తీసుకుని వాహనముతో కలిసి మద్యం షాపులకు వెళ్లి మద్యంను కొనుక్కుని అక్కడే తాగి తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో పోలీసులు వారిని ఆపి నోటిలో మిషన్ పెట్టి ఆల్కహాల్ టెస్ట్ చేసి వాహనాలను తీసుకోవడంతోపాటు వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి కేసులు నమోదు చేస్తున్న సంగతి తెలిసినదే. రోజంతా కష్టపడి పనిచేస్తే వచ్చే 500 రూపాయలలో మద్యంఖర్చు, ఇతరఖర్చులు పోను ఇంటికి వారిచ్చే 200 రూపాయలు ఇంట్లో భార్య అన్ని ఖర్చులకు ఖర్చు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటువంటి సమయంలో అనుకోకుండా పోలీసులకు ఎదురుపడి మద్యం టెస్టులో దొరికితే పదివేల రూపాయలు అపరాధ రుసుమును చెల్లించడానికి వారు పడే యాతన అంతా అంతా కాదు. ప్రతిరోజు ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చూసిన దినసరి కూలీలు కార్మికులు రైతులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన తర్వాత వారు మానసికంగా కృంగి పగలంతా కష్టపడి పనిచేసి కొద్దిగా మందు వేసుకుని ప్రశాంతముగా పడుకుంటామన్న వారి కలలు కళ్లలుగానే మిగిలిపోతున్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం ఎంతో అవసరమే కానీ రాత్రి వేళల్లో ఇటువంటి సాధారణ ప్రజలపై కేసులు నమోదు చేయడంలో పోలీస్ అధికారులు ఆలోచన చేస్తే బాగుంటుందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. సాధారణంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారిలో ఎక్కువమంది ఇటువంటి వారే ఉన్న అంశాన్ని కూడా అధికారులు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేసులు వద్దనే చెప్పే అధికారం, అపరాధ రుసుము వేయవద్దని చెప్పే అధికారం లేదుకానీ మానవతా దృక్పథంతో మద్యంతో పట్టుబడిన వారిని కౌన్సిలింగ్ ఇచ్చి వారికి వేసే అపరాదరసం తగ్గించే వెసులపాటు కల్పిస్తే బాగుంటుందేమో అని ఆలోచన చేస్తే సగటు వ్యక్తి సంతోషిస్తాడు. గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ పది రూపాయలు తగ్గుతుందనే ఆశతో మండల కేంద్రాల్లో ఉండే మద్యం షాపులకు వచ్చినవారు పోలీసులకు దొరికితే వారు పడే మానసిక వేదన అంతా అంతా కాదు. ఇటు పోలీసులతో, అటు కుటుంబసభ్యులతో మాటకాయడంతో పాటు అపరాదరసము చెల్లించడానికి ఆర్థికముగా పదివేల రూపాయలుకూడ బెట్టడానికి నరకయాతన పడుతున్నారు.

ప్రపంచ దోమల దినోత్సవంపై ర్యాలీ

- మన ఊరు - మన ఆరోగ్యం - మన బాధ్యత
- దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను సమూలంగా నిర్మూలించండి
- ఆరోగ్య వంతమైన సమాజానికి శ్రీకారం చుట్టండి

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రపంచ దోమల దినోత్సవంను పురస్కరించుకొని మండల కేంద్రమైన చింతపల్లిలో స్థానిక సబ్ యూనిట్ అధికారి కే పోతురాజు, ఎంటిఎస్ శ్రావణిల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ కే సౌమ్య, డాక్టర్ రాజా రవీంద్రనాథ్ చౌదరిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతపల్లి టీ జంక్షన్ నుండి పాత బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దోమలు పుట్టరాదు - దోమలు కుట్ట రాదు, ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించాలని, దోమ తెరలు విధిగా వాడాలని, జ్వరమా? మలేరియా కావచ్చు? రక్త పరీక్షలు చేయించు కోండి, క్రమం తప్పకుండా మందులు వాడండి అంటూ నినాదాలు చేశారు. అదేక్రమంలో పాత బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను సమూలంగా నిర్మూలించండి-ఆరోగ్య వంతమైన సమాజానికి శ్రీకారం చుట్టండి. మన ఊరు- మన ఆరోగ్యం-మన బాధ్యత. అనే సంకల్పంతో దోమలు లేని గ్రామం, దోమలు లేని నగరం నిర్మాణం కోసం, ప్రతి ఒక్కరం కృషి చేస్తామని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో తన వంతు పాత్ర పోషిస్తానని, ప్రజా అభ్యున్నతికి ఎనలేని ఆరోగ్య సేవలు అందించగలవారమని త్రికరణ శుద్ధిగా ప్రతిజ్ఞ చేస్తున్నాను అంటూ వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌సీ ఎంపిహెచ్ఈఓ ఎం.జాన్సన్, ఎంఎల్‌హెచ్‌పి/సిహెచ్‌ఓలు లక్ష్మీ, పావని, హెల్త్ అసిస్టెంట్లు కెఎస్ఎస్ నెహ్రూ, కే.సత్యరావు, ఏఎన్ఎంలు. ఎస్.వరలక్ష్మి, ఎస్.విజయలక్ష్మి, ఎం నాగరత్నం, డి.రవణమ్మ, పూజారి పద్మ, పి.కుమారితో పాటు ఆశా కార్యకర్తల సంఘం నాయకురాలు కిలో పద్మ, అధిక సంఖ్యలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : మండల కేంద్రం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ దోమల దినోత్సవం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనపిలస్ ఆడ దోమ ద్వారా మలేరియా వ్యా ప్తి చెందుతుంది అని సార్ రోనల్డ్ రస్ గుర్తించినరోజు ను ప్రపంచ దోమల నివారణ దినోత్సవంగా పాటించడం జరుగుతుందని తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారణ కై ఉమ్మడి భాగస్వాముతో ఉద్యమిద్దాం మనీ వారం పై భడిన నీటి నిల్వ ల ను తొలగించాలని దోమ తెరలు వాడుదాం మన ఇళ్లలో దోమల మందు పిచ్చకారి చేయిద్దాం దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారిద్దాం ప్రతి ఒక్కరు పాటించాలనిఅలాగే గోదావరి ఎఫెక్ట్ రోడ్ బ్లాక్ అయిన గ్రామాల్లో హెల్త్ క్యాంపు లు పెట్టటం జరుగుతుందన్నారు. పెద్ద మట్టపల్లి సబ్ సెంటర్ లో ఒక మెడికల్ ఆఫీసర్ ను నియమించటం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎచ్ ఎన్ భద్రకాళి, ఎచ్ వి సీత, ఎ ఎన్ ఎం లక్ష్మి పార్వతి లు, ఎంఎల్‌హెచ్‌పి మంగ, ఎచ్‌ఏలు శ్రీనివాస్ రాత్తయ్య సతీష్ సత్యనారాయణ ఆశలు పాల్గొన్నారు.

దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సమిష్టి కృషి అవసరం

- వారం పైబడిన నీటి నిల్వలు తొలగిద్దాం
- దోమలు పెరుగుదలను నివారిద్దాం...
- ఆర్ వి నగర్ పి హెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ సౌమ్య

విశాలాంధ్ర-చింతపల్లి : క్షేత్రస్థాయిలో దోమల వృద్ధిని అరికట్టేందుకు, అదే క్రమంలో దోమ కారక వ్యాధులు నివారణకు ప్రజల సహకారం (భాగస్వామ్యం) అవసరమని రాఘవేంద్ర నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సౌమ్య అన్నారు. ప్రపంచ దోమల దినోత్సవంను పురస్కరించుకొని ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలుకు, ఇంటి పరిసరాలలో, గుంతలలో నీరు నిల్వ ఉండేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో దోమలు వృద్ధి ఉంటుందన్నారు. దోమ కారక వ్యాధులు నివారించేందుకు క్షేత్రస్థాయిలో ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే అది సాధ్యపడుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. దోమ కాటు వలన మలేరియా (ఆడ అనాఫిలస్ దోమ), ఫైలేరియా,(ఆడ క్యూలెక్స్ దోమ) చికెన్ గున్యా (ఆడ ఎడిస్ దోమ), డెంగ్యూ (ఆడ ఎడిస్ దోమ)జపనీస్ ఎన్ సెఫలైటీస్ (పిల్లల్లో వచ్చే మెదడు వాపు వ్యాధి) (ఆడ క్యూలెక్స్ దోమ) వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. దోమకారక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, లేనిచో ఒక్కొక్కసారి వ్యాధి తీవ్రత పెరిగి మరణానికి దారి తీసే అవకాశాలు లేకపోలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే క్రమంలో దోమలు నివారించేందుకు ముందు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇందులో భాగంగా దోమలు పుట్టకుండా అదుపు చేయడం, దోమలు కుట్టకుండా చూసుకోవడం, దోమ కాటుకు గురైతే సరైన మందులు తీసుకోవడం వంటివి చేయాలన్నారు. గ్రామాలలో ప్రతి శుక్రవారం ఫ్రైడే, డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని, ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసు కోవడం, మురికి నీటి నిల్వలు, మురికి కాలువలలో వారానికి ఒకసారి వేస్ట్ ఆయిల్ లేదా కిరోసిన్ వేయడం వంటివి చేయాలన్నారు ఇంటి పరిస రాలలో పనికిరాని పగిలిపోయిన, వాడని వస్తువులను, కంటైనర్ లను, తాగి పడేసిన కొబ్బరి బోండాలు, టీ కప్పులు, పాత టైర్లు వంటివి లేకుండా చేయడం ద్వారా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవచ్చన్నారు. దీంతో దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉండదన్నారు. అదేవిధంగా ఇంటి కిటికీలకు, తలుపులు దగ్గర మెస్ లు ఏర్పాటు చేసుకోవాలని, సాయంత్రం వేళల్లో తలుపులు, కిటికీలు మూసి ఉంచాలని, దోమ కాటుకు గురికాకుండా దోమతెరలు వాడాలని, ప్రతిరోజు నీటి తొట్టెలు, నీటి ట్యాంకులను శుభ్రం చేసుకోవాలన్నారు. అలాగే కాచివడ పోసిన నీటినే ప్రతి దినము త్రాగాలని వైద్యులు సూచించారు.

గ్రీన్ అంబాసిడర్ల గౌరవ వేతనాల పెంచండి

విశాలాంధ్ర-సీతానగరం : గ్రామపంచాయతీ కార్మికులు / గ్రీన్ అంబాసిడర్లకు మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నవిధంగా నెలకు 21 వేల రూపాయలు జీతం చెల్లింపు చేయాలని, ఇతర సమస్యల పరిష్కారము చేయాలని,బకాయిలుచెల్లింపు చేయాలని కోరుతూ డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మ కు వినతి పత్రాన్నీ అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లు జలుమూరుగౌరీ, సిల్లా పోలీసు, పెంకి తిరుపతి, గుంట పోలయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

భయం గుప్పెట్లో ఎంపీడీవో కార్యాలయం

- చినుకు పడితే కార్యాలయం చిత్తడే
- విధుల నిర్వహణకు ఉద్యోగులకు ఆటంకం
- కూలడానికి సిద్ధంగా ఉన్న భవనం

విశాలాంధ్ర జియ్యమ్మ వలస : కుటుంబంలో పిల్లలకు అన్నం పెట్టి తండ్రికి తినడానికి లేని పరిస్థితిలా తయారైంది జియ్యమ్మ వలస మండల పరిషత్ కార్యాలయ భవనం పరిస్థితి. వివరాలలోకి వెళితే మండల పరిషత్ కార్యాలయ భవనం ఎప్పుడు కూలుతుందో అనే విధంగా ఉంది ఇప్పటికే భవనానికి సంబంధించిన పిల్లర్స్ పూర్తిగా పాడైపోయాయి నిత్యం ప్రజావసరాలైన పనులు చేయాలంటే కంప్యూటర్లు అవసరం ఆ కంప్యూటర్లకు ఇతర విలువైన పరికరాలకు కనీస భద్రత లేదు అక్కడ విధులు నిర్వర్తించే ఉద్యోగులకు దిక్కులేదు తమ సమస్యను వినిపించడానికి వెళ్లే అర్జీదారులకు భరోసా లేదు మండల పరిషత్ కార్యాలయ దుస్థితి ఇది. దీనిపై కార్యాలయానికి వచ్చిన అర్జీదారులు మా మండల పరిషత్ భవనాన్ని పరిశీలించి మీరే న్యాయం చేయండి అంటూ జిల్లా కలెక్టర్ని డిమాండ్ చేస్తున్నారు. మండలంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం బయట బఠారం లోనలొటారం అనే సామెతలా ఉంది బయటకు భవనం బాగానే కనబడుతున్న లోపల నిలువ నీడలేని పరిస్థితి శిథిలమైన కాంక్రీట్ పిల్లర్లు నీరు చిమ్ము తున్న స్లాబ్ తో ఎప్పుడు ఒక్కసారి కూలిపోతుందో అనే విధంగా ఉంది అక్కడ ఉద్యోగులు భయంతో తప్పనిసరి పరిస్థితులలో వారు ఉపయోగించే కంప్యూటర్ లు ఇతర విలువైన సామాగ్రి వర్షం పడితే టార్పాలిన్ లు కప్పాల్సిన దుస్థితి ఏర్పడుతుంది.గదులు వరండా వర్షపు నీటితో నిలువ నీడ లేకుండా చేస్తున్నాయి మరి ఇంత దారుణంగా పరిస్థితి ఉంటే ఉమ్మడి విజయనగరం జిల్లా జిల్లా పరిషత్ అధికారులకు మాత్రం జియ్యమ్మ వలస మండలం పై ఎందుకింత సవతి ప్రేమ అని మండల ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు దీనికి కారణం నూతన భవన నిర్మాణం కై నిధులు మంజూరు చేయాలని సంబంధిత అధికారుల ద్వారా మండల పరిషత్ అధ్యక్షులు ద్వారా అర్జీలు పెట్టుకున్న కనీసం పట్టించుకోని పరిస్థితి. అయితే ఉమ్మడి విజయనగరం జిల్లాలో కొన్ని మండలాలలో ఎంపీడీవో కార్యాలయాలు బాగానే ఉన్నా అక్కడ నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన జిల్లా పరిషత్ అధికారులు కూలడానికి సిద్ధంగా ఉన్న ఈ ఎంపీడీవో కార్యాలయం విషయంలో ఎందుకు నిధులు మంజూరు చేయడం లేదో జిల్లా పరిషత్ సీఈవో జిల్లా కలెక్టర్ తేల్చాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యాలయంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరిగినా దానికి ప్రభుత్వం జిల్లా పరిషత్ సీఈవో జిల్లా కలెక్టర్ బాధ్యత వహించాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఒక్కసారి వర్షాలు పడిన సమయంలో కార్యాలయ పరిస్థితి వచ్చి చూడాలని సీఈఓ కు జిల్లా కలెక్టర్‌కు ప్రజలు అర్థిస్తున్నారు.

ఇదే విధంగా మిగతా కార్యాలయాలు కూడా. ఇదిలా ఉండగా మండల కేంద్రంలో ఇతర ప్రభుత్వ కార్యాల పరిస్థితి ఇలాగే ఉంది మండల పరిషత్ కార్యాలయం పక్కనే ఉన్న మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వెటర్నరీ హాస్పిటల్ కూడా ఎప్పుడు కూలుతుందోనన్న ఆందోళన అక్కడ పనిచేసే ఉద్యోగులలో ఉంది. అలాగే చినమేరంగిలో 1998లో నిర్మించిన పశువైద్య చికిత్స ఆలయం కూడా కూలేందుకు సిద్ధంగా ఉన్న పరిస్థితి ఏదిఏమైనప్పటికీ ఒకటి మాత్రం కచ్చితంగా జియ్యమ్మ వలస మండలం అంటే జిల్లా అధికారులకు ప్రజాప్రతినిధులకు సవతి ప్రేమేనని మండల ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు ఇకనైనా ఈ కార్యాలయాలు పరిస్థితిని స్వయంగా పరిశీలించి నూతన భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి న్యాయం చేయాలని మండల ప్రజలు ఆగ్రహంతో డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారుల దృష్టిలో ఉంది మండల పరిషత్ కార్యాలయం విషయం గతంలో పలుమార్లు జిల్లా పరిస్థితి లేఖలు రాయడం జరిగింది భవనం పరిస్థితి దారుణంగా ఉన్న విషయం ఉన్నతాధికారులు దృష్టిలో ఉంది.

వరద బాధిత గ్రామాలలో నిత్యవసరాలు పంపిణీ చేయాలని వినతి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : శబరి, గోదావరి వరదల కారణంగా మండలంలో రహదారులు బంద్ అయినందున గోదావరి పెరిగే అవకాశం ఉన్నందున వరదల వలన రహదారులు లేనటువంటి శ్రీరామగిరి గ్రామపంచాయతీ చిన్న మట్టపల్లి గ్రామపంచాయతీ కన్నాయిగూడెం రామవరం పంచాయతీలలో బోట్లు ఏర్పాటు చేయాలని అలాగే జలదిగ్బంధంలో చిక్కుకున్న టువంటి గ్రామాల ప్రజలకు తక్షణమే నిత్యవసర సరుకులు బియ్యం కిరోసిన్ కందిపప్పు, తదితర సరుకులు పంపిణీ చేయాలని వైసిపి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తాసిల్దార్కు మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య ఆర్టిఐ విభాగం అధ్యక్షులు బొడ్డుసత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ముత్యాల గౌతం, మండల కమిటీ సభ్యులు మూడు నరేష్ ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు మాచర్ల వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

జమాల్ ఖాన్ని సన్మానించిన జర్నలిస్టులు

విశాలాంధ్ర-చింతూరు : ఏపీయుడబ్ల్యూజే జర్నలిస్ట్ యూనియన్ 69వ ఆవిర్భావ సందర్భంగా బుధవారం జర్నలిస్టులు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ను శాలువా కప్పి సన్మానించారు. ఆపద ఉన్నదని అడిగిన వెంటనే విపత్తులు ఎక్కడ ఉంటే అక్కడ తాను ఆపద్బాంధవుడిగా సహాయ సహకారాలు అందించే జమాల్‌ఖాన్ సేవలను కొనియాడుతూ జెకె సిటీ ట్రస్ట్ ద్వారా అనేకమందికి అగ్ని బాధితు లకు తుఫాను ప్రభావంతో ఇల్లు కోల్పో యిన వారికి వరదల కాలంలో నిస్సహాయులైన వరద బాధితులకు, డ్రైవర్లకు స్వయంగా తానే భోజనాలు తయారు చేసి అన్నదానం చేస్తున్నారని అటువంటి మహోన్నత మనసున్న వ్యక్తిని బుధవారం జర్నలిస్టుల ద్వారా అభినందిస్తూ సన్మానించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే డివిజన్ అధ్యక్షులు మాసినేని చంద్రశేఖర్, చదలవాడ విజయ్‌కుమార్, ఎండి షౌకత్ అలీ, బెజవాడ నరేష్‌కుమార్, కొడమంచిలి జీవన్ కుమార్, తమ్మినేడి రామారావు, బెజ్జంకి శ్రీనివాస్ ఈశ్వర చారి, రాచూరి చంద్రశేఖర్, షేక్ షాజహాన్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్సులు నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలో గల పంచాయతీ కార్యదర్సులు ఎన్నిక ప్రక్రియ మంగళవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీఓ కర్రి ధర్మారావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా మోడకోర్తి రామసత్యనారాయణ (టీకెజమ్మూ) అధ్యక్షులుగా రేవళ్ళ సూర్యచరణ్ పండిట్(చరణ్), (తాళ్ళదుమ్మ), ఉపాధ్యక్షులుగా ఎమ్.ప్రతాప్ (కుందర తిరువాడ) ప్రధాన కార్యదర్శిగా ఎస్.సురేష్(డంగభద్ర), కోశాధికారిగా అల్లు సత్యవతి (అంకవరం)లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కరాటే డాన్ కే.సురేష్ పాండుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గత రెండు రోజులుగా నిర్వహించిన కారాటే జాతీయ సెమినార్ ప్రారంభోత్సవ సభలో ముంచింగిపుట్ మండలం ఏనుగురాయి పంచాయతీ పరిధిలోగల బొండాపుట్టు గ్రామంకి చెందిన కె.సురేష్ పాండు కరాటే అకాడమీ బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ కరాటే ఇన్స్ట్రక్టర్‌ను సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు అడ్వకేట్ సుప్రీంకోర్టు న్యాయవాది హైదరాబాద్ వి.బాబుజ్జి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎం విజయభారతి ఆంధ్ర యూనివర్సిటీ, ప్రొఫెసర్ డాక్టర్. బోడయ్య పడల్. అల్లూరి సీతారామరాజు జిల్లా కరాటే మాస్టర్ బి. పాండురాజు కళాశాల వీడీ శివ సార్ కళాశాల అందరూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కరాటే రంగంలోని కే. సురేష్ చేసిన విశేష కృషిని వారు ప్రశంసించారు. ఆయన శిక్షణ పద్ధతులు శిష్యుల పట్ల ఆయన దర్శనీకత అందించిన సేవలు ప్రశంశాలకు పాత్రమయ్యాయి. సన్మాన కార్యక్రమంలో ఆయనకు జ్ఞాపిక అందజేసి ఘనంగా అభినందించారు. ఈ వేడుకకు ఆయన తోటి కరాటే మాస్టర్స్ కే.అజయ్, అనుగురీ రామారావు, స్టూడెంట్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ పాండు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల క్రమశిక్షణతో పాటు శరీర ధృడత్వం శరీర ఆరోగ్యం, సెల్ఫ్ కంట్రోల్ పాజిటినేష్, ఏర్పడతాయని అయినా చెప్పారు. పాండు కరాటే అకాడమీ ద్వారా బాలికలకి సెల్ఫ్ డిఫెన్స్ భాగంగా తరగతులు బోధించబడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కె.సురేష్ మాస్టర్ తెలిపారు. ఈ ప్రోగ్రాంను ఇన్విట్ చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా సురేష్ ధన్యవాదాలు తెలిపారు.

వైకాపా నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ వంతల బాబురావు

విశాలాంధ్ర-చింతపల్లి : ఏజెన్సీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చింతపల్లి మాజీ ఎం పి పి వంతల బాబురావు అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా మాజీ అధ్యక్షుడు మంతల సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం చింతపల్లిలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించింది. ఈసమావేశానికి ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన కేంద్ర మాజీ మంత్రులు కిల్లి కృపారాణి జైరాం పాంగిలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వైకాపా నాయకుడు, చింతపల్లి మండల మాజీ ఎంపీపీ వంతల బాబురావు ఆధ్వర్యంలో సుమారు 150 మంది కార్యకర్తలు వైకాపాను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేంద్ర మాజీ మంత్రులు కిల్లి కృపారాణి, జైరామ్‌ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంతల బాబు రావు మాట్లాడుతూ మన్య ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి, అదే క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు శక్తివంచన లేకుండా తన వంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరడం సంతోషకరంగా ఉందన్నారు. కేంద్ర మాజీ మంత్రులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు, డిసిసి జిల్లా మాజీ అధ్యక్షుడు వంతల సుబ్బారావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణ, పార్టీ మండల నాయకులు కిలో చిరంజీవి, గుంట జిన్ను, గెమ్మెలి బొజ్జన్న దొర, అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కోసమే పొలం పిలుస్తోంది

వ్యవసాయాధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట : ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించుకుని వ్యవసాయం కొనసాగిస్తే ఖర్చులు తగ్గించి దిగుబడి పెంచుకోవచ్చని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మండలంలో గల తుమ్మరవల్లి గ్రామంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి గణేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులను ఉదశించి మాట్లాడారు. గిరిజన రైతులు పోడు వ్యవసాయంలో వర్షాధారం పద్ధతిలో మొక్కజొన్న పంట సాగు చేస్తున్నారని సాగు ఖర్చులను లెక్కించుకుని ఎక్కువ ఆదాయం వస్తే మొక్కజొన్న కొనసాగించాలని లేనియెడల చిరుధాన్యాల సాగుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు .మొక్కజొన్న సాగు లో చూపించిన శ్రద్ధ చోడి పంటపై చూపిస్తే ఎకరానికి 30 వేల రూపాయలకు పైగా నికర ఆదాయం వస్తుందని తెలిపారు. ప్రస్తుతం గిరిజన రైతుల వివరాల ప్రకారం మొక్కజొన్న సాగులో ఎకరానికి ఐదువేల రూపాయలు కూడా నికర ఆదాయం రావట్లేదని రైతులు బాగా ఈ విషయమై ఆలోచన చేయాలని కోరారు. పోడు పంటలో బస్తాల ఎరువులు వేసే కంటే నానో ఎరువులు నానో డిఏపి నానో యూరియా వంటివి పిచికారి చేసుకోవాలని తెలిపారు. కొండలపై పురుగుమందుల పిచికారి వలన తేనెటీగలు నశించిపోతున్నాయని తేనె లభ్యత కూడా బాగా తగ్గిపోతుందని కాబట్టి సాధ్యమైనంత వరకు సహజ సేద్య పద్ధతులను అవలంబించాలని కోరారు. వయ్యారి భామ కలుపును నివారించుకోవాలని లేనియెడల పశువులకు శ్వాసకోశ వ్యాధులు వస్తాయని రైతులందరూ తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. పశుసంవర్ధక శాఖ సహాయకులు కళ్యాణ్ మాట్లాడుతూ గొర్రెలలో నులిపురుగుల నివారణకు ఉచితంగా మందులు ఇస్తున్నామని గొర్రెల కాపరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు .గ్రామ సర్పంచ్ అప్పమ్మ మాట్లాడుతూ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను విస్తరింప చేయాలని ఈ సంవత్సరం తాను వరి పంట పూర్తిగా ప్రకృతి సేద్య పద్ధతుల్లో పండిస్తానని తెలిపారు .అనంతరం గ్రామంలో ఉన్న పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిరిజన రైతులు మహిళలు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలోగల అరకు ఘాట్ రోడ్డు ట్రాఫిక్ జామ్ నెలకుంది. ప్రతి బుధవారం డముకు.కాశిపట్నం గ్రామ మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఇరువైపులలో చిరు వ్యాపారస్తులు చిన్న పార్టీ దుకాణాలు ఏర్పాటు చేస్తారు. అయితే ఇటు అరకు రోడ్డు.అటు నిమ్మలపాడు వైపుకు వెళ్లే ప్రధాన రహదారులపై దుకాణాలు విక్రయిస్తుండడంతో విశాఖ ఎస్ కోట నుండి అరకు. అలాగే అరకు. అనంతగిరి ప్రాంతం నుండి మైదాన ప్రాంతాలకు రాకపోకలు సాగించే వాహనాలు తప్పించుకుని వెళ్లేందుకు ఆస్కారం లేకపోవడంతో వాహనాలు నిలిసిపోయి గంటల తరబడి ట్రాఫిక్ జాం ఏర్పడుతుంది. అంతేకాకుండా అనంతగిరి. అరకు ప్రముఖ పర్యాటక కేంద్రంలు తిలకించేందుకు విదేశీ ఇతర ప్రాంతం నుండి వేలదిమంది సందర్శిస్తుంటారు. దీనితో ప్రతి బుధవారం ఈ ప్రాంతాలలో జరిగే వరపు సంతలకు ఎస్ కోట, విజయనగరం, కొత్తవలస తదితర మైదాన ప్రాంతం నుండి అధికమంది చిరు వ్యాపారస్తులు మెయిన్ రోడ్డు ఫుట్ పాత్ ల పై దుఖణాలు విక్రయిస్తుంటారు దీనితో దీనితో రాకపోకలు సాధించే వాహన సదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సరే స్థానిక రెవిన్యూ పోలీస్ అధికారులు దీనిపై దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

కాంగ్రెస్ పార్టీలో సుబ్బారావుకు సముచిత స్థానం

కేంద్ర మాజీ మంత్రులు కృపారాణి, జైరాం

విశాలాంధ్ర-చింతపల్లి : కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకున్న వంతల సుబ్బారావుకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని కేంద్ర మాజీ మంత్రులు కిల్లి కృపారాణి, జైరాం పాంగిలు అన్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో పాడేరు నియోజకవర్గం నుంచి ముందుగా సుబ్బారావు పేరు ఖరారు చేసి తదనంతరం జరిగిన పరిణా మాలలో మరొకరికి స్థానం కల్పించడం వలన కాంగ్రెస్ పార్టీకి జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు కాంగ్రెస్ పార్టీ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం చింతపల్లి వచ్చిన ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన కేంద్ర మాజీ మంత్రులు కిల్లి కృపారాణి, జైరాం పాంగీలు మాట్లాడుతూ పార్టీలో వంతల సుబ్బారావుకు పాడేరు నియోజకవర్గం లోనే కాకుండా అల్లూరి జిల్లాలోనే జిల్లా నాయకత్వ బాధ్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు. మన్య ప్రాంతంలో ఇంతటి ప్రజాదరణ కలిగిన వంతల సుబ్బారావు ను కాంగ్రెస్ పార్టీ కంటికి రెప్పలా కాచుకుంటూ, ఎప్పుడు వెన్నంటే ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఎదిగేందుకు మన్య ప్రాంతం నుంచి పునాది వేసుకోవడం జరుగు తుందన్నారు. ఇందులో భాగంగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను సవాలుగా తీసుకుని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కిల్లి రామ్మోహన్ రావు , ఏఐసీసీ సభ్యురాలు సుంకరి పద్మశ్రీ, కడప ఏఐసీసీ సభ్యులు శ్రీరాములు విజయనగరం డిసిసి సరుగుడు రమేష్., కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిల్లో చిరంజీవి, మొట్టడం బాలరాజు గెమ్మెలి బొజ్జన్న, గుంట జిన్ను, పాంగి రామకృష్ణ, పాంగి శ్రీను, వంతల శ్రీను తోపాటు నియోజ కవర్గం లోని ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
గురువారం 21, ఆగస్టు 2025

ముంపు మండలాల్లో వరద సమస్యలు పరిష్కరించాలి

కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎంపీపీ కారం లక్ష్మి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : తక్షణమే నాలుగు మండలాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో బోట్లు ఏర్పాటు చేయాలని, వి ఆర్ పురం మండలానికి ఇన్చార్జి తహసిల్దారును నియమించాలని, ఎంపీపీ కారం లక్ష్మి జిల్లా కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ నేటి ఉదయం నుంచి అన్ని ప్రాంతాల్లో బోట్లు ఏర్పాటు చేస్తామని, వి ఆర్ పురం మండలంలో అధికారులను అప్రమత్తం చేస్తామని హామీ ఇచ్చారు. వెంటనే స్పందించిన కలెక్టర్ కు విఆర్ పురం ఎంపీపీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

త్యాగాలకు పునాది, దేశానికి వెన్నుముక కాంగ్రెస్

- ఆదివాసీల నేస్తం హస్తం
- పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ రావాలి
- రిజర్వేషన్‌లు కల్పించింది కాంగ్రెస్
- సాంకేతికతకు విప్లవానికి పునాది రాజీవ్‌గాంధీ
- కేంద్ర మాజీ మంత్రులు కృపారాణి, జైరాం

విశాలాంధ్ర-చింతపల్లి : త్యాగాలకు పునాది, దేశానికి వెన్నుముక కాంగ్రెస్ పార్టీ అని కేంద్ర మాజీ మంత్రులు కిల్లి కృపారాణి, జైరాం పాంగి అన్నారు. బుధవారం చింతపల్లి వచ్చిన వారు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మంతల సుబ్బారావు ఆధ్వర్యంలో చింతపల్లిలో భారీ బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ కూడలిలో ఉన్న స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ రాజీవ్ గాంధీ అంటూ నినాదాలు చేశారు అనంతరం జయంతి పురస్కరించుకొని కేక్ కట్ చేసారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావలసిన అవసరం ఉందన్నారు. త్యాగాలకు పునాది, దేశానికి వెన్నెముక కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలహీన పడితే, దేశం బలహీన పడుతుందన్న విషయం ఆదివాసి సోదరులందరూ గ్రహించా రన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం, అభ్యున్నతి ఒక చారిత్రాత్మక అవసరమన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాలు చేపట్టిన ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడానికి కారణమయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉండడం దేశంలో చారిత్రక అవసరమన్నారు. ఒక సాంఘిక విప్లవం, ఉద్యమం లేకుండా ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చేదా? అని ఆమె ప్రశ్నించారు. ప్రజలందరి గుండె లబ్ డబ్ అని కొట్టుకుంటే, దళిత, ఆదివాసి గిరిజనుల గుండె "హస్తం హస్తం " అమ్మ అమ్మ" అని కొట్టుకుంటుందన్నారు. దళిత, ఆదివాసి గిరిజనులను అంటరాని వారిగా వివక్ష చూపిస్తే, సమ సమాజ నిర్మాణంలో సమ న్యాయం కల్పించాలని ఆలోచన చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ద్వారా ప్రజాస్వామ్య ఔషధాన్ని అందించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్పించిన ఔషధం వలన ఐఏఎస్, ఐపిఎస్, ఐ ఎఫ్ ఎస్ లతో పాటు ఉన్నత స్థాయి ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని, 1/70 చట్టాన్ని తీసుకొచ్చింది, రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది, సమగ్ర భూ పథకాన్ని తీసుకువచ్చింది? ఇందిరమ్మ కాదా? అన్నారు. దళితులను ముఖ్యమంత్రిగా (దామోదరం సంజీవయ్య,) లోకసభ సభాపతిగా (మీరా కుమారి) సాక్షాత్తు రాష్ట్రపతిగా కెఆర్ నారాయణన్‌లను అత్యున్నత రాజకీయ పదవుల్లో కూర్చోబెట్టి గౌరవించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ త్యాగాల పునాదుల మీద రాహుల్ గాంధీ, సాహసమే ఊపిరిగా, సంచలనమే ఆరో ప్రాణంగా, క్రమశిక్షణ పరమావధిగా, లక్ష్యసాధన ఏకైక లక్ష్యంగా భారత పతాకమే నా మతం, ప్రజల మధ్యనే నా స్థానం, భారత్ పతాకమనే మతానికి ప్రాతినిధ్యం వహించే జాతికి సేవ చేయడమే నా లక్ష్యమని జాతిని ఏకం చేస్తానంటూ భారత జోడో యాత్ర, న్యాయ యాత్ర పాద యాత్ర ల ద్వారా ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఏకైక యువ నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఇందిరా, రాజీవ్ గాంధీలు దేశానికి ఏం చేశారని, బిజెపి ప్రభుత్వం ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాలలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది రాజీవ్ గాంధీ కాదా? అన్నారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు కేంద్రం నుంచి పల్లెల అభివృద్ధికి నిధులు పంపించింది. కాంగ్రెస్ కాదా? అన్నారు. 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలలో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ కాదా? అన్నారు. వీటన్నింటి గురించి కేంద్ర, రాష్ట్రాలలో ఉన్న కూటమి నాయకులు తెలుసుకొని మాట్లాడాలన్నారు. దొంగ దారుల్లో మూడుసార్లు అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వానికి కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

యూ.చిడిపాలెంలో ఘనంగా ప్రపంచ దోమల దినోత్సవం

విశాలాంధ్ర-కొయ్యూరు : గ్రామాల్లో దోమల నివారణకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని తద్వారా వ్యాధుల తగ్గుముఖానికి తోడ్పడాలని యూ.చీడిపాలెం పి హెచ్ సి వైద్యాధికారి పిలుపు నిచ్చారు. కొయ్యూరు మండలం యూ. చిడిపాలెం పి హెచ్ సి లో వైద్యాధికారి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పురవీధుల్లో వైద్య సిబ్బంది, పాఠశాల హెచ్ ఎం బాలకృష్ణ, లెబ్ టెక్నీషియన్ ఆనంద్, ఈ ఓ గంగరాజు, హెచ్ వి విజయలక్ష్మి, పార్మసిస్టు సురేంద్ర విధ్యార్థులు మానవహారం నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకుని గ్రామాల్లో మురికి కాలువలల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు మెరుగుపర్చుకోవటం ద్వారా దోమల నివారణ సాధ్యం అవుతుందన్నారు. ఇళ్లల్లో చుట్టూ పక్కల నిత్యం పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బంది సూచించారు. దోమలద్వారా నే మలేరియా, టైపాయిడ్ వంటి జ్వరాల ప్రబలే ప్రమాదం ఉందని వీటి ద్వారానే సోకే ప్రమాదం ఉందని వాటిని ముందస్తు జాగ్రత్త తోనే నయం చేసుకోవాలని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ ఆనంద్, హెచ్ ఎం బాలకృష్ణ పలువురు వైద్య సిబ్బంది, విధ్యార్థులు పాల్గొన్నారు.

చాపగడ్డ కుమ్మరవీధి రోడ్డు నిర్మాణం చేపట్టాలి

జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్

విశాలాంధ్ర-జి కే వీధి : గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయతీ పరిధిలో గల చాపగడ్డ కుమ్మర వీధి గ్రామ రోడ్డు వర్షాలకు అత్యంత అధ్వానంగా మారిందిని జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ చాపగడ్డ కుమ్మర వీధి గ్రామ రోడ్డు రహదారి సదుపాయం లేక విద్యార్థులు అలాగే గ్రామ ప్రజలు మట్టి రోడ్డు వెంట రెండు కిలోమీటర్లు దూరం నడిచి వెళ్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు సమస్యను అనేకసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందించి విసుగు చెందం తప్ప రోడ్డు సమస్య పరిష్కరించే నాధుడే కరువయ్యారని గ్రామస్తులు తెలియజేశారని ఆయన అన్నారు. అత్యవసర సమయంలో ఆరోగ్యం బాగోలేక పోయిన 108 అంబులెన్స్ రాలేక, డోలి డోలిమాత తీసుకువెళ్లే పరిస్థితి ఉందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తారు రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని చాపగడ్డ కుమ్మరి వీధి గ్రామస్తులు, విసా కార్యదర్శి, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సమయంలో ఆరోగ్యం బాగోలేకపోతే 108 కూడా వచ్చే దాఖలు లేవని డోలు ద్వారా తీసుకువెళ్లే పరిస్థితి ఉందని తెలిపారు.

పెరుగుతున్న గోదావరి ఉధృతి... మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

అప్రమత్తమైన అధికారులు

విశాలాంధ్ర-ఎటపాక : భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతుంది. నీటిమట్టం బుదవారం ఉదయానికి అడుగులకు 42 అడుగులకు చేరింది. అలాగే ఉదయం 9గంటలకు 43 అడుగులు దాటి ప్రవహిస్తోంది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సాయంత్రానికి 47అడుగులకు చేరుకుంది. ఒక్క అడుగు పెరిగితే రెండో ప్రమాద హెచ్చరిక జారి చేస్తారు. ఎటపాక మండలంలోని నెల్లిపాక-వీరాయిగూడం మధ్య కల్వర్టుపై నుండి వరద రావడం రాకపోకలు నిలిచిపోయాయి. అటు నెల్లీపాక, తోటపల్లి, నందిగామ వాగులోకి వరద నీరు చేరి పొంగిపొర్లుతున్నాయి. మరుమురు, రోడ్డుపై వరద నీరు చేరడంతో కూనవరం, భద్రాచలం మధ్య రాక పోకలు నిలిచి పోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతుందని కేంద్ర జలవనరుల శాఖ అధికారులు తెలుపుతున్నారు. నీటిమట్టం ఈరోజు అర్ధరాత్రి కి 48 అడుగులకు పెరిగితే అధికారులు రెండవో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. గోదావరిలో వరద నీరు పెరగడంతో అదికారులు అప్రమత్తం అయ్యారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశామని అధికారులు తెలిపారు.

ఆదివాసి అవాజ్ సోషల్ మీడియా శిక్షణకు ఎంపిక

విశాలాంధ్ర-చింతూరు : ఈనెల 21 నుండి 26 వరకు ఛత్తీస్గడ్ రాష్ట్రం లోని జాస్పూర్లో జరిగే ఆదివాసి అవాజ్ సోషల్ మీడియా ట్రెనింగ్ ప్రోగ్రాం షాప్ కు ఆంధ్రప్రదేశ్ లోని చింతూరు మండలంలోని వేకవారిగూడెం గ్రామానికి చెందిన వేక లెనిన్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నేను మాట్లాడుతూ భారత దేశంలోని ఆదివాసీలు, గిరిజన గొంతులను, సాంస్కృతిక, సాంప్రదాయాలను పరిరక్షించడానికి, వాశీల మీద జరుగుతున్నటువంటి నిర్బంధం, అన్యాయాలను, సమస్యలను బాహ్య ప్రపంచానికి తెలియజేయడానికి, ఆదివాసి ఆవాజ్ శిక్షణ ప్రొఫెషనల్ లో నాణ్యత వీడియోలను రూపొందించడానికి తగు అవసరమైన నైపుణ్యాలను నేర్పుతోందని అన్నారు. అంతేగాక దృశ్యపరంగా ఆకర్షణీయంగా ఉండే వీడియోలను ఎలా తీయాలి, ఎలా సవరించాలో, ఎలా తయారు చేయాలో శిక్షణ లో నేర్పుతారని లెనిన్ తెలిపారు.

నులిపురుగుల నిర్మూలనతో ఆరోగ్యం మెరుగు : డిఎంహెచ్ఓ డా. భాస్కరరావు

విశాలాంధ్ర-కొమరాడ : నులిపురుగులు మాత్రలు పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు అన్నారు. డీవార్మింగ్ కార్యక్రమంలో బాగంగా మాప్-అప్ కార్యక్రమాన్ని విక్రంపురం జెడ్.పి ఉన్నత పాఠశాలలో బుధవారం పరిశీలించారు. ఎన్.డి.డి రోజున ఎంతమంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసారు,ఇంకా ఎంతమందికి వేయాల్సి ఉంది, అందుకు గల కారణాలపై పాఠశాల,వైద్య సిబ్బందితో చర్చించారు. వేయబడని విద్యార్థులకు డిఎంహెచ్ఓ ఆల్బెండజోల్ మాత్రలు వేసి,సిబ్బందిచే వేయించారు. అనంతరం డాక్టర్ భాస్కరరావు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆల్బెండజోల్ మాత్రలతో విద్యార్థులు, పిల్లలకు ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాలెన్నో ఉన్నాయన్నారు. నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నివారణ, పోషకాల గ్రాహ్యతకు దోహద పడి ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. చదువుపై ఏకాగ్రతను, నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చేతులను ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచాలన్నార కార్యక్రమంలో జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ ఏడాది నుండి 19 ఏళ్ల వరకు జిల్లాలో 1,96,612 మందికి లక్ష్యంగా ఈనెల12 న నిర్వహించిన డీవార్మింగ్ కార్యక్రమంలో 95శాతం పైగా ఆల్బెండజోల్ మాత్రలు వేయగా, వివిధ కారణాలతో ఇంకా వేయబడకుండా మిగిలిన వారికి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డీ వార్మింగ్ మాప్-అప్ కార్యక్రమంలో నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం దాదాపుగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ డాక్టర్ టి.జగన్ మోహనరావు, ఇంచార్జి హెచ్ఎం ధనలక్ష్మి, వైద్యసిబ్బంది అనూష నాగమణి, ఉపాద్యాయులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస మాజీ సర్పంచ్ గంగమ్మ మృతి

నివాళులర్పించిన మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు: మండలంలో కొత్తవలస పంచాయతీ మాజీ సర్పంచ్ రెయ్యి.గంగమ్మ(60) బుధవారం ఉదయం తన నివాసంలో మరణించారు.విషయం తెలుసుకున్న మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర కొత్తవలస చేరుకొని గంగమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గంగమ్మ మరణానికి గల కారణాన్ని కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న గంగమ్మ కు ఆరోగ్య శ్రీ వర్తించినప్పటికీ శస్త్రచికిత్స చేసేందుకు వైద్యులు నిరాకరించారని అందువలనే మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో పెద్ద ఎత్తున బకాయి పడటంతో ఆసుపత్రి వారు ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా శస్త్రచికిత్స చేసేందుకు నిరాకరించారని కుటుంబ సభ్యులు రాజన్నదొరకు వివరించారు. సకాలంలో శస్త్రచికిత్స జరిగి మెరుగైన వైద్యం అందించినట్లయితే గంగమ్మ మరికొంత కాలం జీవించేదని కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు తనను తీవ్రంగా కలచివేసిందని రాజన్నదొర తెలిపారు.గంగమ్మ మృతితో కొత్తవలసలో విషాద చాయలు అలముకున్నాయి. మృతురాలు గంగమ్మ కు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు. నివాళులు అర్పించిన వారిలో వైకాపా సీనియర్ నాయకులు దండి శ్రీనివాసరావు, కొత్తవలస పంచాయతీ వైకాపా నాయకులు జయసింహ పాల్గొన్నారు.

చిన్న గంగవరం గెడ్డపై కర్రలతో వంతెన

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ చిన్నగంగవరం బ్రిడ్జి నిర్మాణం ఈ వర్షాకాలంలో జరిగేటట్టు లేదని భావించిన చిన్నగంగవరం, పేట్రాయ్, నరమామిడిగొంది గ్రామాల యువత శ్రమదానంతో కర్రలను ఉపయోగించి బ్రిడ్జి నిర్మాణం చేసుకున్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు బ్రిడ్జి కొట్టుకుపోవడంతో అధికారులు తాత్కాలిక రాకపోకలకు అంతరాయం కలగకుండా కాలువపై తూములు ఏర్పాటు చేశారు. ఆదివారం రోజుల్లో కొట్టుకొని పోయింది. మళ్ళీ నిర్మించారు వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ఒక ఆరు నెలలు బాగానే ఉంది. ఇటీవల మళ్ళీ వర్షాలు విజృంభించడంతో రహదారికి గండి పడింది. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికీ వారికేమి పట్టనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వర్షం పడితే అటువైపు గ్రామాల ప్రజలు అత్యవసర సమయంలో ఆసుపత్రికి వెళ్ళడానికి గాని కనీసం నిత్యవసర వస్తువులు తెచ్చుకోవడానికి గాని అవకాశం లేకపోవడంతో శ్రమదానంతో అత్యవసరానికి రాకపోకలు సాగేలా కర్రలతో కాలువపై వంతెన నిర్మించుకున్నారు. ద్విచక్ర వాహనాలు అలాగే లగేజీ లేకుండా ఆటోలు తిప్పుకోవచ్చని యువకులు తెలిపారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ బ్రిడ్జి గత సంవత్సరం వర్షాలకు కొట్టుకొనిపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణ సామాగ్రి తీసుకువెళ్లడం చాలా కష్టతరంగా ఉందని వెంటనే అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మించాలని యువకులు కోరారు.

ఎయిడ్స్‌పై అందరికీ అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర-కురుపాం :ఎయిడ్స్ /హెచ్ఐవిపై ప్రతీ ఒకరికీ అవగాహన తప్పనిసరి అని వైడిఓ కోఆర్డినేటర్ ఎ.గీతారాణి సూచించారు. బుధవారం కేటీఆర్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు తో వైడిఓ నెట్వర్క్ కోఆర్డినేటర్, హిజ్రాల అధ్యక్షురాలు ఎ. గీతారాణి ఆధ్వర్యంలో కళాశాల నుండి రావాడ జంక్షన్ వరకు హెచ్ఐవి ఎయిడ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ సోకే విధానం హెచ్ఐవి బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి హెచ్ఐవి సోకినవారివల్ల ఎవరు కూడా వివక్షత చూపకూడదని అలా చూపినట్లయితే 2017 చట్టం ప్రకారం వారికి కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. తిరుపతిరావు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదు

ఉమ్మడి విశాఖ జిల్లా చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

విశాలాంధ్ర-ముంచంగిపుట్టు : మండలంలో గల జోలాపుట్టు పంచాయతీ లబ్బూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర తెలిపారు. ఏకలవ్య పాఠశాలలో సమస్యలపైనా ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపైనా సామాజిక మాధ్యమాలు, ప్రింటర్&ఎలక్ట్రానిక్ మీడియాలోనూ గత రెండు రోజులుగా విస్తృతంగా ప్రచారం జరిగిన నేపథ్యంలో చైర్‌పర్సన్ వెంటనే స్పందిస్తూ సుభద్ర బుధవారం పాఠశాలను తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులతోనూ ఆధ్యాపక సిబ్బందితోనూ మాట్లాడారు. అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాస్తవ పరిస్థితులపై ఒక్కొక్కరిని పిలిచి వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ఎక్కువసేపు విద్యార్థులతో గడిపారు. ఈ సందర్భంగా భారీ వర్షం కారణంగా సుమారు నాలుగు, ఐదు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, దాని ఫలితంగా మోటార్ పనిచేయకపోవడంతో రెసిడెన్షియల్ పాఠశాలలో నీటి సమస్య తలెత్తిందన్నారు. విద్యుత్తు లేకపోవడం, పిల్లలు కొత్త ప్రాంతం కావడంతో కొంత ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించారు. ఈసందర్భంగా సుభద్ర మీడియాతో మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డ విషయం వాస్తవమే అయినా తల్లిదండ్రుల ఆందోళన చెందాల్సినటువంటి పరిస్థితులు ఇక్కడైతే లేవన్నారు. ప్రతి గదిని పరిశీలించాలని ప్రతి విద్యార్థి, అధ్యాపక సిబ్బందితో స్వయంగా మాట్లాడాలని సమస్యలు ఏమున్నాయో తెలుసుకున్నామని చెప్పారు. పాఠశాలలో సమస్య ఉత్పన్నమైన వెంటనే మండల అధికారులు స్పందించి విద్యుత్ పునరుద్ధరించడం మోటార్ రిపేర్ చేయడం వాటివన్నీ చేశారని ఇంకా ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటాయి వాటిని పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు విద్యార్థులకు విద్యార్థులకు తల్లిదండ్రులకు తాను అండగా నిలుస్తానన్నారు. విద్యార్థులకు ధైర్యం చెప్పేలా తల్లిదండ్రులు ఉండాలి తప్ప అనవసరమైన అపోహలతో భయాందోళనలు సృష్టించేలా ఉండొద్దన్నారు. ఏకలవ్య పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి తన పిల్లలేనని వారందరినీ తన పిల్లలు లాగా చూసుకుంటామని అధికారులంతా నిత్యం అప్రమత్తంగా ఉంటారని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ మూర్తి మండల వైసీపీ అధ్యక్షుడు పద్మ రావు స్థానిక ఎంపీటీసీ కమల సర్పంచ్ నీలకంఠం మాకవరం సర్పంచ్ గంగాధర్ లక్ష్మీపురం సర్పంచ్ త్రినాథ్ సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బదిలీ హెచ్ఎంకు సహోపాధ్యాయులు ఘన సన్మానం

విశాలాంధ్ర-కొయ్యూరు : గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో ఆరేళ్ల పాటు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి బదిలీ పై వెళ్ళిన హెచ్ఎం శెట్టి ప్రభుదాస్‌కు ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కొయ్యూరు మండలం డౌనూరు ఆశ్రమ బాలుర పాఠశాల హెచ్ ఎం గా పనిచేస్తూ ఇటీవల థోంగల కూడా ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన ఆయనను బుధవారం డౌనూరు పాఠశాలలో గ్రామస్తులు, విధ్యార్థులు, సహోపాధ్యాయులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఆయన సేవలు మరువలేనివని పలువురు ఉపాధ్యాయులు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుత హెచ్ఎం ఎ.వి.రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రవేశాలకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నేటి నుండి ప్రారంభమైందని కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం.విజయభారతి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ నేటి నుండి ఈనెల 25వ తారీకు వరకు కళాశాలలో ప్రవేశాలకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. కళాశాలలో బిఏ ఎకనామిక్స్, హిస్టరీ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ తదితర గ్రూపులు అందుబాటులో ఉన్నాయన్నారు. అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

దోమల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చింతపల్లి క్యాంప్, పార్వతీనగర్ గ్రామాలలో వైద్య సిబ్బంది గ్రామస్తులతో దోమల నివారణ చర్యలు చేపడతామని ప్రతిజ్ఞ చేయించారు.దోమలు చేరే ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్ర పరుస్తామని మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి రోగాలపై అప్రమత్తంగా ఉంటామని అలాగే ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తామని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటిస్తామని గ్రామస్తులతో వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాపమ్మవలస పిఎసిఎస్ అధ్యక్షునిగా బుడితి మోహనరావు

విశాలాంధ్ర-సీతానగరం : పాపమ్మవలస ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ (నెంబర్ యు/ 467) అధ్యక్షులుగా బుడితి మోహనరావు, నూతన పాలక వర్గ సభ్యులుగా పల్లి దాలినాయుడు, పోల సత్య నారాయణలు బుధవారం పాపమ్మవలస సొసైటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసారు. పాపమ్మవలస గ్రామ పంచాయతీ సర్పంచ్ మరడాన గౌరునాయుడు, వెంకటాపురం గ్రామానికి చెందిన నీటి సంఘం అధ్యక్షులు బుడితి గోపాలకృష్ణ, బుడితి శంకర్రావు, బుడితి సింహాచలం, మజ్జి శ్రీరామునాయుడు, ఇప్పలవలస గ్రామానికి చెందిన నీటి సంఘం అధ్యక్షులు కలపిండి శ్రీరాం నాయుడు, మాజీ సర్పంచ్ ఉడమల సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ గుల్ల వెంకటనాయుడు, నాలుగు గ్రామాలకు చెందిన నాయకులు, పెద్దలు, రైతులు పాల్గొన్నారు. చైర్ పర్సన్ మోహనరావు మాట్లాడుతూ తనకు ఈఅవకాశం ఇచ్చిన టీడీపీ ఉమ్మడి కూటమి ప్రభుత్వానికి, పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్రకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు, అభిమానులకు పార్టీఎప్పుడు అండగా నిలుస్తుందని తెలియజేశారు. పార్టీని నమ్మిన వ్యక్తులకు తగిన గుర్తింపు ఉండే విధంగా పదవులను బాధ్యతలను అప్పగిస్తుందని తెలియజేశారు. తనకు ఇచ్చిన ఈబాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, సొసైటీకి జిల్లాస్థాయిలో గుర్తింపు వచ్చేలా కృషి చేస్తామని తెలియజేశారు. సొసైటీ నూతన అధ్యక్షుడిని, సభ్యులను నాయకులు,గ్రామ పెద్దలు, రైతులు, సొసైటీ సిబ్బంది అభినందనలు తెలిపారు.